Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 261 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శనివారం, 30 - 5 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## అమరావతిలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ సంస్థ ఏర్పాటు చేయండి

- ఫైబర్ ఉత్పత్తి అయ్యే ఉద్యాన పంటలతో రైతులకు అదనపు ఆదాయాలు
- ఏపీలో కొబ్బరితో సహా వేర్వేరు పంటల ద్వారా పీచు ఉత్పత్తికి ఆస్కారం
- కేంద్ర జౌళి శాఖ మంత్రికి సీఎం ప్రతిపాదనలు - సచివాలయంలో సీఎం చంద్రబాబుతో కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ భేటీ





**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్‌లో వేర్వేరు ఉద్యాన పంటల ద్వారా ఉత్పత్తి అవుతున్న ఫైబర్‌కు ప్రోత్సహం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి స్పష్టం చేశారు. ఈ మేరకు సచివాలయంలో శుక్రవారం తనను కలిసిన కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో సీఎం ఈ ప్రతిపాదనలు సమర్పించారు. రాయలసీమ సహా కోస్తాంధ్ర ప్రాంతాల్లో సాగు చేస్తున్న వివిధ పంటల ద్వారా పీచు, నార, ఫైబర్ ఉత్పత్తి అవుతుందని, దీనిని వాణిజ్య స్థాయిలో విలువ జోడించేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని సీఎం కోరారు. పీచు వెలికితీతతో పాటు వస్త్ర పరిశ్రమకు ఉపయోగపడే ఉద్యానవన పంటల నివేదికను సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రికి సమర్పించారు. కడప, అనంతపురం, నంద్యాల, పశ్చిమ గోదావరి, కృష్ణా, తూర్పు గోదావరి లాంటి అరటి పండించే జిల్లాలలో పోస్ట్-హార్వెస్ట్ విలువ ఆధారిత ప్రక్రియగా అరటి కాండం పీచు వెలికితీత కేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యాన శాఖ సమన్వయంతో స్వయం సహాయక సంఘాల కోసం క్లస్టర్ ఆధారిత మెకానికల్ డెకోర్టికేటర్ యూనిట్లను ప్రోత్సహించేలా సహకారం అందించాలని సీఎం కోరారు. ప్రస్తుతం ఏపీలో 1,29,931 హెక్టార్లలో అరటి సాగవుతోందనీ. పంట కోత తర్వాత కాండం పూర్తిగా వృధాగా పోకుండా. సెల్యులోజిక్ పీచు ద్వారా పర్యావరణ అనుకూల ఫైబర్ తయారు అవుతుందని వివరించారు. వస్త్ర పరిశ్రమలో జనపనారతో సమానంగా ఇది ఉపకరిస్తుందని తెలిపారు. హస్తకళలు, జియో టెక్స్‌టైల్స్, ప్రత్యేక పేపర్, ఎగుమతి రకం దుస్తుల తయారీకి వనరుల లభ్యత ఉందని వివరించారు. వస్త్ర పరిశ్రమతో పీపీపీ భాగస్వామ్యాల ద్వారా వెదురుకు సంబంధించిన మెకానికల్ ఫైబర్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని సీఎం ప్రతిపాదించారు. తద్వారా గిరిజన, మెట్ట ప్రాంత రైతులకు 30 ఏళ్ల పాటు నిరంతర ఆదాయం లభిస్తుందనీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పోక చెక్క ఆకుల ద్వారా లీఫ్ షీట్స్ తయారీకి అనుబంధ పరిశ్రమలకు అవకాశం ఉందని సీఎం వివరించారు. చాపలు, జియో టెక్స్‌టైల్ రోల్స్, కాంపోజిట్ బోర్డుల తయారీకి అనుకూలంగా ఉంటుందని.. స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా వీటి తయారీకి ఆస్కారం ఉందని తెలిపారు. శ్రీ సత్యసాయి, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, అల్లూరి జిల్లాల్లో ఎక్కువగా లభించే ఈ వనరు వల్ల పర్యావరణ అనుకూల ప్యాకేజింగ్, ఫ్లోర్ మ్యాట్స్ వంటి కుటీర, చిన్న తరహా పరిశ్రమలకు ఊతం లభిస్తుందనీ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత జిల్లాల్లో కొబ్బరి పీచు పరిశ్రమను బలోపేతం చేసేలా ప్రస్తుత కాయిర్ బోర్డ్ ద్వారా నెట్‌వర్క్ ద్వారా మెకనైజ్డ్ హస్క్ ప్రాసెసింగ్ యూనిట్లు, కాయిర్ జియో టెక్స్‌టైల్స్ పరిశ్రమల స్థాపనకు జౌళి శాఖ సహకారం కావాలని సీఎం పేర్కొన్నారు. 1,16,367 హెక్టార్లలో కొబ్బరి సాగవుతోందనీ రాజమహేంద్రవరంలో కాయిర్ బోర్డు ప్రాంతీయ కార్యాలయాలు, శిక్షణ కేంద్రాలుప అందుబాటులో ఉన్నాయనీ.. కొబ్బరి పీచుకు ఉప్పు నీరు, బూజు కీటకాలను తట్టుకునే సహజ గుణం ఉండటం వల్ల తీరప్రాంత జియోటెక్నికల్ అప్లికేషన్లలో దీనికి ఎంతో డిమాండ్ ఉందనీ సీఎం వివరించారు. ఏపీకి ఉన్న వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతంతో పాటు కృష్ణా-గోదావరి డెల్టా పరిధిలో గట్లు బలోపేతానికి, నేల కోత నివారణకు ఈ కాయిర్ జియో టెక్స్‌టైల్స్ ఎంతో కీలకం అవుతాయని సీఎం తెలిపారు. ముడి పీచు ఎగుమతి కంటే జియో-రోల్స్, నీడిల్-ఫెల్ట్ వంటి విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా 3 నుండి 4 రెట్లు ఎక్కువ ధర లభిస్తుందనీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

**కుప్పం లో పీఎం మిత్రా పార్కు అమరావతిలో నిఫ్ట్ ఏర్పాటుకు సహకారం**

ఏపీతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల వస్త్ర పరిశ్రమ క్లస్టర్లకు సమీపంలో ఉన్న కుప్పంలో పీఎం మిత్రా పార్కును ఏర్పాటు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. 35 వేల పవర్ లూమ్‌లు, 100కు పైగా స్పిన్నింగ్ మిల్లులు ఉన్నాయని తెలిపారు. ఫైబర్ టు ఫ్యాషన్ కు అనుకూలించేలా ఈ పీఎం మిత్రా పార్కు 2.0 ఏర్పాటు చేయాలని కోరారు. అమరావతిలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. దీనికి అవసరమైన రూ.280 కోట్ల నిధులు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. నిఫ్ట్ కోసం అమరావతిలో 10 ఎకరాల భూమిని కేటాయించినట్టు వివరించారు. అలాగే ఏపీలోని వివిధ వస్త్ర పరిశ్రమ క్లస్టర్లలో ఇంటిగ్రేటెడ్ వెట్ ప్రాసెసింగ్ పార్కులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ పార్కుల ద్వారా ఎండ్ టూ ఎండ్ ప్రాసెసింగ్ పెరిగి రవాణా ఖర్చులు తగ్గుతాయని వివరించారు. నేషనల్ న్యూ ఏజ్ ఫైబర్ మిషన్ కింద ఏపీని ప్రాధాన్యతా రాష్ట్రంగా గుర్తించాలని కోరారు.

తద్వారా అరటి పీచులాంటి ఫైబర్‌కు విలువ జోడించేం దుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. వివిధ చేనేత క్లస్టర్లలో అరటి ఫైబర్‌తో బ్లెండ్ చేసిన నూలు వినియోగించేందుకు అవకా శం ఉంటుందని అన్నారు. నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద మంగళగిరి లో 22.36 కోట్ల తో చేనేత పార్కు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు కోరారు. అలాగే అమరావతిలో చేనేత హస్త కళల మ్యూజియం ఏర్పాటుకు సహకారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ జౌళి మంత్రిత్వ శాఖ తరపున ఏపీకి పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.

## పులి సంచారంపై హై అలర్ట్

### - పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు



**అమరావతి, (రాజధాని వార్తలు):** పోలవరం అడవుల్లో పులి సంచారం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తిమ్మాపురం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో పులి కదలికలు గుర్తించిన అధికారులు, పులి సమీప గ్రామాల వైపు సంచరిస్తోందని వెల్లడించారు. ఈ విషయంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. పులి కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైతే హనుమాన్ ప్రత్యేక బృందాలను రంగంలోకి దించాలని అధికారులను ఆదేశించారు. చికిలింత పంచాయతీ పరిధిలోని ఒక పశువుల పాకపై పులి దాడి చేయగా, ఈ ఘటనలో 9 దూడలు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. అలాగే అడవికి సుమారు 300 మీటర్ల దూరంలో ఉన్న ఆయిల్ ఫామ్ తోటలో కూడా పశువులపై దాడి జరిగినట్లు వెల్లడించారు. పులి సంచారంపై ఆధునిక సాంకేతికతతో నిఘా ఏర్పాటు చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. అటవీ సరిహద్దు గ్రామాల్లో నిరంతర అప్రమత్తత కొనసా గించాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు. మనుషులు, పశువుల ప్రాణాలకు ఎలాంటి హాని కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అటవీ శాఖకు స్పష్టం చేశారు. అవసరమైతే అదనపు హనుమాన్ బృందాలను పంపాలని కూడా సూచించారు. మొత్తం ఆపరేషన్‌పై పిసిసిఎఫ్ స్వయంగా పర్యవేక్షణ చేయాలని, అవసరమైతే కేంద్ర కార్యాలయం నుంచి సీనియర్ అధికారిని ఘటనా స్థలికి పంపాలని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వన్యప్రాణి సంరక్షణ నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

పులి సంచారం ఉన్న గ్రామాల్లో అవగాహన శిబిరా లు నిర్వహించాలని, ప్రజలు అనవసరంగా అడవుల్లోకి వెళ్లకూ డదని హెచ్చరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పశువులను అడవి సమీపంలో కట్టివేయకుండా రైతులకు సూచనలు ఇవ్వాలని చెప్పారు. బాధిత రైతులకు తక్షణ పరిహారం అందిం చామని, త్వరలో పూర్తి పరిహారం చెల్లిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డులు లేకుండా చేస్తాం : మంత్రి నారాయణ

**ప్రభాతదర్శిని, (అమరావతి - ప్రతినిధి):** రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను డంపింగ్ యార్డులు లేని పట్టణాలుగా మార్చేందుకు యత్నిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ చెప్పారు. ప్రస్తుతం గుంటూరు, విశాఖలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఉన్నాయని తెలిపారు. మరో ఆరు ప్లాంట్లను నెలకొల్పబోతున్నామని వెల్లడించారు. ఈలోగానే 107 మున్సిపాలిటీల్లో ఉత్పత్తి అయ్యే చెత్త నిర్వహణ కోసం ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. చెత్తను బయోగ్యాస్, కంపోస్ట్‌గా మారుస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజల నుంచి చెత్త పన్ను వసూలు చేసిందని... అయినా 150 లక్షల చెత్తను వదిలిపోయిందని నారాయణ విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం వదిలేసిన చెత్తను తాము తొలగిస్తున్నామని చెప్పారు. మున్సిపాలిటీల చెత్తను స్వచ్ఛమైన శక్తిగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వ్యర్థాల నుంచి కూడా సంపద సృష్టించడం కూటమి ప్రభుత్వ విధానమని చెప్పారు.




## 'మహా' విషాదం..కల్తీ మద్యం తాగి 11 మంది మృతి



**మహారాష్ట్ర:** మహారాష్ట్రలోని పుణె జిల్లాలో కల్తీ మద్యం విషాదం చోటు చేసుకుంది. పుణె, పింప్రి-చింఛ్వాడ్ జంట నగరాల్లో ఇప్పటి వరకు 11 మంది మరణించినట్లు అధికారులు వెల్లడించారు. పలువురు తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. బాధితుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. లోకల్ మద్యం సేవించిన అనంతరం బాధితులు ఒక్కసారిగా వాంతులు, కంటిచూపు మందగించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలతో కుప్పకూలినట్లు సమాచారం. వెంటనే వారిని సమీప ఆస్పత్రులకు తరలించినప్పటికీ పలువురు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఘటనపై స్పందించిన మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కల్తీ మద్యం తయారీ, విక్రయాల్లో పాల్గొన్నవారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని సూచించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందిం చాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఇప్పటివరకు ఇద్దరు నిందితులను అధికారికంగా అరెస్ట్ చేసినట్లు పింప్రి ఏసీపీ సచిన్ హిరే వెల్లడించారు. వీరిద్దరూ మద్యం సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# మహానాడు విజయాన్ని అందరికీ అంకితం చేస్తున్నా

**- విజయవంతంగా ముగిసిన టీడీపీ మహానాడు - తాను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత జరిగిన తొలి మహానాడు అన్న లోకేశ్**

**- టీడీపీ టీమ్ కృషి వల్ల మహానాడు విజయవంతం అయిందన్న లోకేశ్**



**అమరావతి, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మహానాడు నిన్న విజయవంతంగా ముగిసింది. ఈ నేపథ్యంలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పందిస్తూ...మహానాడు విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు. కోట్లాది మంది టీడీపీ కుటుంబ సభ్యుల ఆశీస్సులతో తాను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యానని...తాను ఈ పదవిని చేపట్టిన తర్వాత జరిగిన తొలి మహానాడు ఇదని అన్నారు. టీడీపీ టీమ్ కృషి వల్ల మహానాడు విజయవంతం అయిందని చెప్పారు. మహానాడు 2026 విజయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు, మహానాడు కమిటీలు, పార్టీ కార్యాలయ యంత్రాంగం, బ్యాక్ ఆఫీస్, సాంకేతిక సిబ్బంది, ఎంవైటిడిపి, ఐటిడిపి అనుబంధ సంఘాలు, మీడియా మిత్రులు, సోషల్ మీడియా అభిమానులు, ఎన్ఆర్ఐలు, మిత్ర పక్షాలు, ప్రజలు, భద్రతా సిబ్బంది అందరికీ అంకితం చేస్తున్నానని తెలిపారు. మీ కృషికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నానని చెప్పారు. నెల్లూరులో జరగాల్సిన మహానాడును ప్రధాని మోదీ పిలుపుతో, అందరి ఆమోదంతో హైబ్రిడ్ విధానంలోకి మార్చామని లోకేశ్ తెలిపారు. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకోవడాన్ని చంద్రబాబు మనకు నేర్పారని... ఆ నేర్పును హైబ్రిడ్ మహానాడుకు ఉపయోగించి విజయవంతం చేశామని చెప్పారు. ఇప్పుడు ప్రతి ఇల్లు, ప్రతి పల్లె మహానాడుకు వేదిక అయిందని అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీర్మానం చేయడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయిం దని... ఇది మహానాడు సాధించిన మరో ఘన విజయమని చెప్పారు.

# కాకుపల్లి సర్పంచ్ మరోసారి బీసీలకే

**- మహానాడు నిర్వహణలో శభాష్ అనిపించుకున్న కాకుపల్లి**

**- మహానాడు చూస్తుంటే వైసీపీకి ఈ గ్రామంలో డిపాజిట్ కూడా కష్టమే**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ క్లస్టర్ 11 కాకుపల్లి గ్రామంలో మోహన్ రెడ్డి కమ్యూనిటీ హాల్లో కాకుపల్లి, కలివేల పాలెం, పెనుబర్తి, మదరాజుగూడూరుకు సంబంధించిన మహానాడు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మహానాడులో పాల్గొని నిర్వహణను పరిశీలించారు. రెండు రోజుల పాటు మహానాడు ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పెద్ద చెరుకూరు గ్రామానికి చెందిన ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, కాకుపల్లి ఈశ్వరయ్య, కోసూరు కేశవులు గౌడ్, కుంచనపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడం ఆషామాషి కాదు : నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే నందమూరి తారక రామారావు అధికారంలోకి వచ్చారని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. తెలుగు సినీ పరిశ్రమలో మహానటుడిగా..ఈ రాజకీయాల్లో ప్రజానాయకుడుగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. మహానాడు రెండో రోజు నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఘనంగా జరిగింది. 14 క్లస్టర్లలో జరుగుతున్న మహానాడును పరిశీలించిన కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి.. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎన్టీ రామారావు ఏ ఉద్దేశంతో పార్టీని స్థాపించారో ఆ ఆశయాలను సిద్ధాంతాలను సీఎం చంద్రబాబు నాయుడు నెరవేరుస్తున్నారని వెల్లడించారు. తాత నందమూరి తారక రామారావు ఆశయాలను ఆలోచనలను తండ్రి చంద్రబాబు నాయుడు సమర్ధతను పుణికి పుచ్చుకున్న మంత్రి నారా లోకేష్ భవిష్యత్తు రాజకీయాలకు ట్రెండ్ సెట్టర్ అవుతున్నారని వివరించారు. సీఎం చంద్రబాబు నాయుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పసుపు సైనికులందరూ మరోసారి కష్టపడి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని వెల్లడించారు. మంత్రి పొంగూరు నారాయణ నాయకత్వంలో నెల్లూరు సిటీ నియోజకవర్గంలో వందల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని.. రాష్ట్రంలో కూడా వందల పరిశ్రమలు వేలకోట్ల పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు.

# “మునిశేఖర్ రెడ్డికి పూజితమ్మ నివాళి”





**తిరుపతి, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య గారితో కలిసి ఇటీవల మృతి చెందిన వైఎస్ఆర్ సీపీ పబ్లిసిటీ వింగ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దువ్వూరు మునిశేఖర్ రెడ్డి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూల మాల వేసి, నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితమ్మ. మునిశేఖర్ ఆకస్మిక మరణం తమకందరికీ తీరనిలోటని, ఆవేదన వ్యక్తం చేసిన పూజిత. మునిశేఖర్ భౌతికంగా మన మధ్యన లేకపోయినా ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ పదిలంగా ఉంటాయని పేర్కొన్న పూజిత. మునిశేఖర్ కుటుంబ సభ్యుల పరిస్థితి చూస్తే దుఃఖాన్ని ఆపుకోలేకపోతున్నాం. మునిశేఖర్ కుటుంబంతో జగనన్న మాట్లాడి, భరోసా కల్పించడం, ఎంతో ఊరట కలిగించింది. మునిశేఖర్ కుటుంబానికి జగన్ అన్నతో పాటు, మాజీ శాసనసభ్యులు సంజీవయ్య, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబం, మేమందరం ఎల్లవేళలా అండగా ఉంటాం. మునిశేఖర్ ఆత్మకు శాంతి కలగాలని, మునిశేఖర్ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నా.

# రూప్ కుమార్ యాదవ్‌ను ఆత్మీయంగా పలకరించిన నారా లోకేష్



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో మధ్యాహ్నం విందు సమయంలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ పి రూప్ కుమార్ యాదవ్‌తో ఆత్మీయంగా మాట్లాడుతూ మహానాడు గురించి చర్చించడం జరిగింది.

# రెండవ రోజు టిడిపి మహానాడులో టిడిపి పార్టీకి విరాళాలు వెల్లువ

**- తొలిరోజు 12 కోట్లు రూపాయలు రాగా రెండో రోజు సుమారు 12 కోట్లుకు పైగా విరాళాలు - ఆత్మకూరు ఎమ్మెల్యే దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కోటి రూపాయలు టిడిపి పార్టీకి విరాళంగా అందించారు**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగర ఎమ్మెల్యే మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, నారాయణ విద్యా సంస్థలు నుండి కోటి రూపాయలు టిడిపి పార్టీకి విరాళం. నెల్లూరు జిల్లా కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి టిడిపి పార్టీకి 50 లక్షలు విరాళం అందచేశారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి 5 లక్షలు. కోవూరు నియోజకవర్గం టిడిపి నాయకుడు ఏపీ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి 5 లక్షలు. మహానాడు వేదికగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్వయంగా విరాళాలు ఇచ్చిన వారి పేర్లు చదివి వినిపించారు. నెల్లూరు జిల్లా నుండి టిడిపి పార్టీకి సింహభాగం విరాళాలు అందడం గమనార్హం.. మహానాడు తొలి రోజే నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి దంపతులు ఐదు కోట్ల రూపాయలు ఇవ్వగా, నేడు ఆనం కోటి, నారాయణ కోటి, కృష్ణారెడ్డి 50 లక్షలు, సోమిరెడ్డి 5 లక్షలు, దినేష్ రెడ్డి 5 లక్షలు కలుపుకుని 7 కోట్ల 60 లక్షలు రూపాయలు రావడంతో టిడిపి పార్టీకి రాష్ట్ర, దేశవ్యాప్తంగా వచ్చిన విరాళాలలో దాదాపు 33 శాతంకు పైగా ఒక్క నెల్లూరు జిల్లా నుండే రావడం గమనార్హం.

# సర్వేపల్లిలో “రెండవ రోజు” కూడా మహానాడుకు డుమ్మా!





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గంలో రెండవ రోజు కూడా మహానా డుకు డుమ్మా కొట్టిన స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు, కార్య కర్తలు. మహానాడు తొలి రోజుకు, నాయకులు, కార్యకర్తలు హాజరు కాకపోవడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఖచ్చితం గా జనాన్ని తరలించాల్సిందేనని హుకుం జారీ చేసిన సోమిరెడ్డి అండ్.. కో. సోమిరెడ్డి ఆదేశాలను బేఖాతరు చేస్తూ, రెండవ రోజు కూడా మహానాడుకు హాజరు కాని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు. నెల్లూరు జిల్లా డిఆర్డిఏ అధికారుల ద్వారా మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇప్పించి, వారిపై ఒత్తిడి పెట్టి, వివోఏల ద్వారా బలవంతంగా మహిళలను తరలించిన తెలుగుదేశం పార్టీ నేతలు. సంఘ బంధాల మహిళలపై ఒత్తిడి చేయడంతో చిరాకు పడుతూ ఇదేమి చోద్యం అని మండల అధికారులపై తిరగబడ్డ మహిళలు. మహానాడుకు జనం కరువు అవడంతో మరో గత్యంతరం లేక సంఘ బంధం మహిళలపైనే ఆధారపడిన సర్వేపల్లి తెలుగుదేశం పార్టీ. మహానాడు కార్యక్రమాన్ని ఏసీ గదులలో ఏర్పాటు చేయడంతో పాటు, స్థానిక నేతల చందాలతో మజ్జిగ, భోజనం, టిఫిన్స్ ఏర్పాటు చేసి, అన్ని రకాల సదుపాయాలు కల్పించినా ముఖం చాటేసిన గ్రామాలకు చెందిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు. మహానాడుకి ప్రధానమైన నాయకులు, కార్యకర్తలే డుమ్మా కొట్టడంతో వెలవెల బోయిన మహానాడు వేదికలను చూసి తెలుగుదేశం పార్టీ పని అయిపోయిందంటూ వ్యాఖ్యానించుకుంటున్న ప్రజలు. సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకు మాత్రం, మహానాడు శిబిరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, జనాలను తరలించాలంటూ స్థానిక నేతలకు హుకుం జారీ చేయడంతో బేజారెత్తుతున్న మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నేతలు. తెలుగుదేశం పార్టీ నేతలు, జనాన్ని పక్కన పెడితే స్థానిక నాయకులు, కార్యకర్తలు రాకపోవడానికి కారణాలు విశ్లేషించకుండా, ఫోటోలు ఎవరు తీసి పంపారంటూ ఆరా తీయడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేసిన హాజరైన ఇతర నేతలు. చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన మహానాడు, రెండవ రోజు కూడా సర్వేపల్లి నియోజకవర్గంలో అతి చిన్న ప్రదేశాలలో ఏర్పాటు చేసినా, అత్యంత పేలవంగా నిర్వహించడాన్ని చూసి ఇక తెలుగుదేశం పార్టీ కథ ముగిసిపోయిందంటున్న విశ్లేషకులు.

తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్.



# మే నెలలో 12 లక్షలకు పైగా భక్తులు తలనీలాల సమర్పణ

## - టీటీడీలో రికార్డులు తిరగరాసిన "నల్ల బంగారం"
## - నిరంతరాయంగా సేవలు అందిస్తున్న క్షురకులు
## - భక్తులకు ఇబ్బందులు లేకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు



**తిరుపతి, (రాజధాని వార్తలు):** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి తలనీలాలు సమర్పించే భక్తుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతూ రికార్డు స్థాయికి చేరుకుంది. ఈ "నల్ల బంగారాన్ని" గత సంవత్సరాల కంటే ఈ ఏడాది మే నెలలో అత్య ధికంగా సమర్పించడం విశేషం. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ పటిష్ట ఏర్పాట్లు చేపట్టి, నిరంతరా యంగా సేవలు అందిస్తోంది. ఈ ఏడాది మే నెలలో 27వ తేది వరకు 12,43,063 మంది భక్తులు తలనీలాలు సమర్పించడం విశేషం. కాగా 2024 మే నెలలో మొత్తం 10,65,729 మంది భక్తులు తలనీలాలు సమర్పించగా, 2025 మే నెలలో 10,18,370 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. ఇటీవల వేసవి సెల వులు, వారాంతపు రద్దీ కారణంగా తిరుమలలో భక్తుల రాక భారీగా పెరిగింది. మే 18 నుండి 23 వరకు వరుసగా ఆరు రోజుల పాటు ప్రతిరోజూ 50 వేలకుపైగా భక్తులు తలనీలాలు సమర్పించారు. ముఖ్యంగా మే 23వ తేదీన ఒక్కరోజే 57,580 మంది భక్తులు తలనీలాలు సమర్పించడం జరిగింది.

వివిధ ప్రాంతాల్లో కళ్యాణకట్టలు: భక్తులకు వేచిచూసే సమయం తగ్గించేందుకు, సౌకర్యవంతంగా తలనీలాలు సమర్పించేలా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ప్రధాన కళ్యాణకట్టతో పాటు పీఏసీ-1, పీఏసీ-2, పీఏసీ-3, పీఏసీ-5, జీఎన్‌సీ, హెచ్‌వీసీ, సప్తగిరి విశ్రాంతి గృహం, నందకం విశ్రాంతి గృహం, కౌస్తుభం విశ్రాంతి గృహం, శ్రీవేంకటేశ్వర విశ్రాంతి గృహం, శ్రీ పద్మావతి విశ్రాంతి గృహం ప్రాంతాల్లో మొత్తం 11 మినీ కళ్యాణకట్టలు భక్తులకు అందుబాటులో ఉన్నాయి.


విశేష స్థాయిలో సేవలు అందిస్తున్న క్షురకులు: టీటీడీలో మొత్తం 1,152 మంది క్షురకులు భక్తులకు సేవలు అందిస్తున్నారు. వీరిలో 269 మంది మహిళా క్షురకులు కూడా ఉన్నారు. భక్తులకు పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణంలో సేవలు అందించేందుకు టీటీడీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఒక్కో క్షురకుడు తమ విధుల్లో భాగంగా 6 గంటల షిఫ్టులో 40 మందికి క్షర కర్మ చేస్తారు. మరోవైపు పెరిగిన రద్దీకి అనుగుణంగా 250 మంది సిబ్బందికి ప్రతిరోజూ అదనంగా విధులు కేటాయించడంతో ఒక్కో క్షరకుడు అదనంగా దాదాపు 50 మంది భక్తులకు క్షర కర్మ చేస్తూ నిరంత రాయంగా సేవలు అందిస్తున్నారు.

కళ్యాణకట్టలో పరిశుభ్రతకు పెద్దపీట:భక్తులు అత్యంత పవిత్రంగా భావించే కళ్యాణకట్టల్లో టీటీడీ పరిశుభ్రతకు పెద్దపీట వేసింది. భక్తులకు కేటాయించే బ్లేడ్లను క్షురకులు ముందుగా సోడియం సొల్యూషన్‌లో ముంచి ఆ తర్వాత డెటాయిల్‌తో శుభ్రపరచడం జరుగుతోంది. అదేవిధంగా తలనీలాలను ఎప్పటికప్పుడు సేకరించి భద్రపరచడం జరుగుతోంది. ప్రతి కళ్యాణకట్టలో భక్తులకు స్నానపు గదులతో పాటు వేడి నీరు అందుబాటులో ఉంచడం జరిగింది. తలనీలాల సమర్పణ అనంతరం భక్తులకు చందనం బిళ్లలను కూడా టీటీడీ అందిస్తోంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తలనీలాల సమర్పణ కేంద్రాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, కూర్చునే సదుపాయాలు, టోకెన్ విధానం తదితర ఏర్పాట్లను టీటీడీ మరింత బలోపేతం చేసింది.

# ఎన్టీఆర్ పిలుపు ఓ ప్రభంజనం

## - మాజీ ఎమ్మెల్యే ఎస్సీ వి నాయుడు

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడుగా కోట్లాది మంది ప్రజల నుంచి జేజేలు అందుకున్న నందమూరి తారక రామారావు అంటే శ్రీకాళహస్తి ప్రజలకు ఎల్లలు లేని అభిమానమని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు పేర్కొ న్నారు. ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అంటూ సినీ జగత్తుకి మకుటం లేని మహారాజులా ఉన్న ఆయన రాష్ట్ర ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం రాజకీయ రంగప్రవేశం చేశారని తెలిపారు. ప్రస్తుతం రాజంపేట నియోజకవర్గం ఇంచార్జిగా మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీవి నాయుడు 1982 నాటి శ్రీకాళహస్తిలో ఎన్‌టిఆర్ బహిరంగ సభ విశేషాలను గుర్తు చేసుకున్నారు. రాష్ట్రమంతా తిరుగుతూ బహిరంగ సభలు నిర్వహిస్తూ అందులో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలో బహిరంగ సభకు నందమూరి తారక రామారావు విచ్చేశారని గుర్తు చేశారు. నాటి ఎన్ టి ఆర్ బహిరంగ సభకు ఎస్సీవీనాయుడు ఆధ్వర్యంలో టాక్టర్లుతో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో నందమూరి రామారావు భారీ బహిరంగ సభకు కనీ వినిఎరుగని రీతిలో ఇసుకేస్తే రాలనంత జానవాహిని తరలి వచ్చిందన్నారు. ఎన్ టి ఆర్ పిలుపు అందుకుని తెలుగుదేశం పార్టీ రంగప్రవేశం చేసిన ఎస్సీవి నాయుడు నియోజకవర్గం ప్రజలకు పిలుపునివ్వగా కార్యక్రమానికి సుమారు 30 వేల మంది ఎన్టీఆర్ అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. వివిధ గ్రామాలలో ఎన్టీఆర్ వీరాభిమానులు తొట్టంబేడు మండలం తంగేళ్లపాలెం ఎన్టీఆర్ అభిమానులు, శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ నగర్, కొండమిట్ట నందమూరి తారక రామారావు అభిమానులు, జ్ఞానమ్మ కండ్రిగ, కొత్త కండ్రిగ గ్రామాలు ఎన్టీఆర్ అభిమానులు, శ్రీకాళహస్తి పట్టణం పూలు అంగళ్లు వ్యాపారస్తులు ఎన్టీఆర్ అభిమానులు తెలుగు దేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. నందమూరి తారక రామారావు శ్రీకాళహస్తి పట్టణం నాలుగు మాడ వీధులలో ట్రాక్టర్లు ర్యాలీ నిర్వహించి శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్లను దర్శనం



చేసుకోవడం జరిగింది. అప్పట్లో శ్రీకాళహస్తి నియోజకవర్గం చుట్టు పక్కల నందమూరి తారక రామారావు అంటే ఎల్లలు దాటే అభిమానం ఉండేది, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు తన సొంత ట్రాక్టర్లు ఎన్టీ రామారావుతో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ పిలుపు ఓ ప్రభంజనం అయిందని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ పిలుస్తుంది రా కదలి రా ఆయన పిలుపుతో యావత్ ప్రజానీకం నాడు ఆయన వెంట కథం తొక్కింది. నాడు ఎస్సీవితో పాటు పి.ఆర్. మోహన్, గుడ్లూరు భక్తవత్సల నాయుడు, గుడ్లూరు భాస్కర్ నాయుడు, గోగినేని భాస్కర్ నాయుడు తదితరులు సభను దిగ్విజయం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లు రాజంపేట తెలుగుదేశం పార్టీ పరిశీలకులు, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడును నియమించడం జరిగిందన్నారు. 2026 సంవత్సరం మహానాడు కార్యక్రమాల్లో భాగంగా రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం అభివృద్ధికి కృషి చేస్తు న్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ నేత, రైతు నాయకుడు టి.ప్రకాష్ నాయుడు, శ్రీకాళహస్తి పట్టణం మాజీ కౌన్సిలర్ అంజూరు సుధాకర్, కయ్యురి శివలు మహానాడు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# లోకేష్ ప్రకటనను అన్ని పార్టీలు ప్రేరణగా తీసుకోవాలి

## - మహానాడులో ఎంఎల్‌ఏ తనయి కోటంరెడ్డి వైష్ణవి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** 2029 ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో 33 శాతం మహిళలకు కేటాయిస్తామని తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమనీ, దానిని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఆదర్శంగా తీసుకోవాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కుమార్తె కోటంరెడ్డి సాయి వైష్ణవి అన్నారు.

నెల్లూరు రూరల్‌లో మహానాడు కోసం ఏర్పాటు చేసిన 12 క్లస్టర్లను ఆమె వ్యక్తిగతంగా పర్యటించాను. కార్యకర్తలు, నాయకులు మహానాడును పండుగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించారన్నారు. మహిళల కు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా గౌరవం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు.

ఎన్టీఆర్ సంక్షేమ పథకాలు, చంద్రబాబు విజన్ దేశ రాజకీయాలకు ఎప్పుడూ మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు. అదేవిధంగా లోకేష్ మహిళా రిజర్వేషన్ తీర్మానం కూడా దేశ రాజకీయాలకు కొత్త దిశ చూపించాలని కోరారు.

# ఎన్టీఆర్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి : ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

## - పేట మహానాడులో వైభవంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు





**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** సూళ్లూరుపేట నియోజకవర్గంలో 27,28 తేదీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం గురువారం వైభవంగా ముగిసింది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా మహానాడు కార్యక్రమంలో భాగంగా గురువారం నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు.నాయుడుపేట పట్టణ, రూరల్ క్లస్టర్లకు సంబంధించి మహానాడు ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర మహానాడును వర్చువల్ విధానంలో నిర్వహించనుండడంతో పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మహానాడు కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా తిలకించేందుకు, పార్టీ నిర్ణయాలు, తీర్మానాలు, చర్చలను వీక్షించి తెలుసుకునేలా భారీ ఎల్ ఇ డి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. మహానాడు ముగింపు రోజైన గురువారం తొలుత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపీ డాక్టర్ పరసా రత్నం, నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, నాయుడుపేట రూరల్ పార్టీ అధ్యక్షులు కె.అశోక్ కుమార్ రెడ్డిలతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. 2వ రోజు అంగరంగ వైభవంగా జరిగిన మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, పల్లమాల రామిరెడ్డి, సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,పేరంశెట్టి శ్రీరాం ప్రసాద్, గూడూరు ప్రభావతమ్మ, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నానబాల సుబ్బారావు, చిట్టేటి చెంచయ్య, అవధానం సుధీర్, గూడూరు సుధీర్ రెడ్డి, నిత్య కృష్ణారెడ్డి, పోట్లపూడి రాజేష్, కాపులూరు చక్రపాణి, సుంకర కృష్ణయ్య, పలుకూరు ముత్యాలయ్య, జివిఆర్ నాయుడు, పరసా రాజా, గోను బాబు, జువ్వలపాటి మస్తాన్, బల్లి ముత్యాలయ్య, మొండెం బాబు, ఆకుల కుబేరు మణి, చేవూరు చెంగయ్య వాకిరి వెంకటేశ్వర్లు, శేషం మునుగోపి, చెందేటి సుజాత, చిట్టేటి రేవతి, బందీల లక్ష్మి, పలువురు నాయకులు నాయకులు ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చడంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్‌ల సారథ్యంలో రెండు రోజుల పాటు వర్చువల్ విధానంలో నిర్వహించిన రెండు రోజులపాటు నిర్వహించిన మహానాడు కార్య క్రమాన్ని విజయవంతం చేసిన తెలుగు తమ్ములందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయాలను నెరవేర్చేందుకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని తెలియజేశారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత మహానేత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. రాజకీయాల్లో ప్రజా సేవకు కొత్త నిర్వచనం ఇచ్చిన నాయకుడిగా ఆయన స్థిర స్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. సామాన్య ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసి ప్రజల గుండెల్లో నిలిచి పోయారని తెలియజేశారు మహిళలకు గౌరవ స్థానం, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం ఎన్టీఆర్ ప్రత్యేకత అని అన్నారు.

రాష్ట్ర యువత ఎన్టీఆర్ జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. అలాగే మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి పరసా వెంకటరత్నయ్య పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి క్షేత్రస్థాయిలో పార్టీ అని ప్రతిష్టను ఇనుమడింపజేసి, రానున్న స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఘన విజయం సాధించేందుకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.

# చేజర్లలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న తాళ్లూరి గిరినాయుడు




**చేజర్ల, (రాజధాని వార్తలు):** మహానాడు శుభ సందర్భంగా చేజర్ల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ సీని యర్ నాయకులు తాళ్లూరి గిరినాయుడు ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టిడిపి పార్టీ జెండాను ఆవిష్కరించి, మహానాడు వేదికపై భారీ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు షేక్ సిరాజుద్దీన్, పార్టీ సీనియర్ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంతవేలూరు దళితవాడలో నీటి సమస్య తీర్చాలి

## - 1100 కు ఫోన్ చేసి విజ్ఞప్తి చేసిన డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు

**వరదయ్యపాలెం, (రాజధాని వార్తలు):** సంతవేలూరు పంచాయతీ పరిధిలోని దళితవాడలో నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం డీవీఎంసీ సభ్యుడు గుత్తి త్యాగరాజు 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు ప్రజల జీవన విధానాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న వేళ, సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు టెక్నాలజీ ఆధారిత సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. బక్రీద్ సెలవుదినం అయినప్పటికీ ప్రజల సమస్యలను స్వీకరించడం ప్రభుత్వ ప్రజా సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని గుత్తి త్యాగరాజు తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, ఇంటి వద్ద నుంచే తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే విధంగా 1100 టోల్ ఫ్రీ సేవ అందుబాటులో ఉండటం గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ 1100 వంటి ప్రజా సేవా వ్యవస్థను బలోపేతం చేయడం శుభపరిణామమని ఆయన అభిప్రాయపడ్డారు. త్రాగు నీరు, విద్యుత్, పారిశుధ్యం, రహదారులు వంటి ప్రాథమిక



సమస్యల పరిష్కారంలో ప్రజలు చురుకుగా పాల్గొని అధికారులకు సమాచారం అందిస్తే వేగంగా పరిష్కారాలు లభిస్తా యని చెప్పారు. ప్రజా సమస్యలపై స్పందించే పాలన, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన వ్యవస్థే నిజమైన సుశాసనానికి నిదర్శనమని, గ్రామ స్థాయి సమస్యల పరిష్కారంలో ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని గుత్తి త్యాగరాజు సూచించారు.

# సంపాదకీయం

## పునాదిలోనే లోపాలు - అమరావతి భూ సమీకరణ నమూనాలో సవాళ్లు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణం కోసం ఎపిసిఆర్‌డిఎ చట్టం కింద 33,000 ఎకరాలకు పైగా భూమిని సేకరించడానికి ప్రతిపాదించిన 'స్వచ్ఛంద భూ సమీకరణ విధానం' ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. సాధారణ భూసేకరణ పద్ధతిలో ఉండే చట్టపరమైన చిక్కులు, భారీ ఖర్చు, కాలయాపన వంటి సమస్యలను అధిగమిస్తూ.. రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు, వార్షిక కౌలును ఆఫర్ చేయడం ద్వారా ప్రభుత్వం ఒక వినూత్న ముందడుగు వేసింది. అయితే, గత దశాబ్ద కాలంగా క్షేత్రస్థా యిలో జరిగిన పరిణామాలు, రాజకీయ అనిశ్చితి, మారుతున్న పరిస్థితులు ఈ విధానంలోని తీవ్రమైన వ్యవస్థాగత లోపాలను బయటపెట్టాయి. ఇది పట్టణ ప్రణాళికా రంగంలో ఒక హెచ్చరికగా నిలిచింది.

**అమరావతి నమూనాలో ఉన్న అతిపెద్ద బలహీనత**

రాజకీయ అనిశ్చితి, ప్రభుత్వాల విధానాల మార్పులకు ఇది తీవ్రంగా ప్రభావితం కావడం. సాధారణ భూసేకరణలో పరిహారం చెల్లించగానే భూమిపై యాజమాన్య హక్కులు శాశ్వ తంగా ప్రభుత్వానికి బదిలీ అవుతాయి. కానీ భూ సమీకరణ అనేది పౌరుడికి, ప్రభుత్వానికి మధ్య ఒక దీర్ఘకాలిక భాగస్వా మ్యం. ప్రభుత్వం మారినప్పుడు (గతంలో టిడిపి, వైఎస్సార్‌సిపి ప్రభుత్వాల మధ్య జరిగిన అధికార మార్పిడిలాగా) ప్రాజెక్టు మొత్తం స్తంభించిపోయే ప్రమాదం ఉంది. రాజధాని ప్రాజెక్టు ఏళ్ల తరబడి నిలిచిపోవడంతో, భూములిచ్చిన రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. తమ ప్రధాన జీవనాధారమైన వ్యవసా యాన్ని కోల్పోయి, మౌలిక వసతులు లేని ఆ "నిర్జన నగరంలో" సరిహద్దులు కూడా తేలని ప్లాట్లను చేతపట్టుకుని తమ భవిష్యత్తు కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**సామాజిక-ఆర్థిక అసమానతలు:**

ఈ పథకం అందరికీ సమానమైన వృద్ధిని అందిస్తుందని హామీ ఇచ్చినప్పటికీ, గ్రామీణ సమాజంలోని వివిధ వర్గాల మధ్య ఉన్న తీవ్రమైన అసమానతలను ఇది స్పష్టం చేసింది

**పట్టా భూములు వర్సెస్ అసైన్డ్ భూములు:**

పరిహారం చెల్లింపు ఫ్రేమ్‌వర్క్‌లో తీవ్రమైన వ్యత్యాసాలు కనిపించాయి. రిజిస్టర్డ్ రియల్ ఎస్టేట్ యాజమాన్యం ఉన్న (పట్టా) రైతులకు ఒక ఎకరానికి కేటాయించిన అభివృద్ధి చేసిన కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్ల విస్తీర్ణం.. సమాజంలోని బల హీన వర్గాల వద్ద ఉన్న అసైన్డ్ భూములకు (ప్రభుత్వం పేదలకు ఇచ్చిన భూములు) ఇచ్చిన దానికంటే చాలా ఎక్కువగా ఉంది. ఈ వ్యత్యాసం నిర్మాణాత్మక, కుల ఆధారిత వివక్షకు దారితీసిం దనే ఆరోపణలు వచ్చాయి.

**భూమి లేని కూలీల దుస్థితి:**

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు, చేతివృత్తుల వారు దీనివల్ల తీవ్రంగా దెబ్బతిన్నారు. భూ యజమానులకు వార్షిక కౌలు, విలువైన ప్లాట్లు దక్కినప్పటికీ, భూమి లేని పేదలు శాశ్వత ఉపాధిని కోల్పోయి, అరకొరగా అమలు జరిగిన స్వల్ప నెలవారీ పెన్షన్ తోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

**పాలనాపరమైన లోపాలు:**

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ నిర్వహించిన సోషల్ ఆడిట్, అలాగే కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలు.. భూ సమీకరణ ప్రాజెక్టుపై వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ ప్రాథమిక లక్ష్యాలు ఇంకా నెరవేరలేదని, ఇది పాలనా పరమైన వైఫల్యాలను, వృధా ఖర్చులను సూచి స్తోందని స్పష్టం చేశాయి.

**రియల్ ఎస్టేట్ ఊహాగానాలు - బలవంతపు చర్యలు**

ఈ భూ సమీకరణకు రైతులు 'స్వచ్ఛందంగా' అంగీకరిం చాలనేది ల్యాండ్ పూలింగ్ ప్రధాన సూత్రం. అయితే, ప్రపంచ బ్యాంక్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థలకు అందిన ఫిర్యాదులు మరో నిజాన్ని వెల్లడించాయి. భూములివ్వడానికి ఇష్టపడని రైతులపై స్థానిక యంత్రాంగం ఒత్తిడి తెచ్చిందని, పోలీసు బలగాలను ఉపయోగించి సామాజి కంగా భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపణలు వచ్చాయి. దీనికి తోడు, ఈ విధానం తీవ్రమైన రియల్ ఎస్టేట్ ఊహాగా నాలకు, ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు దారి తీసింది. రాజధాని బ్లూప్రింట్ గురించిన సమాచారం ముందే తెలిసిన కొందరు వ్యక్తులు భారీగా భూములు కొనుగోలు చేసి లాభాలు గడించారు. దీనివల్ల ప్రజల కోసం ఉపయోగించాల్సిన భూసేకరణ సాధనం, కొంతమంది చేతుల్లో సంపద కేంద్రీకృతమవడానికి దారి తీసింది.

**మౌలిక వసతుల ఆలస్యం ఇలా !**

వ్యవసాయ భూమి సమీకరణ - రాజకీయ మార్పు / ప్రాజెక్టు నిలిపివేత - భూమి విలువ పతనం - ప్లాట్ల కేటా యింపులో ఆలస్యం - ఉపాధి కోల్పోవడం - మౌలిక వసతుల ఆలస్యం.

**ముగింపు - ముందుకు సాగాల్సిన మార్గం**


ప్రస్తుత ప్రభుత్వం రాజధాని ప్రాజెక్టును, భూ సమీకరణ తదుపరి దశలను వేగంగా ముందుకు తీసుకెళ్తున్న తరుణంలో, పాత లోపాలను నిర్లక్ష్యం చేయకూడదు. భూ సమీకరణ అనేది ప్రజలను నిరాశ్రయులను చేసే సాధనంగా కాకుండా, నిజమైన సంక్షేమానికి దారి తీయాలంటే ప్రభుత్వం ఈ మూడు అంశా లకు ప్రాధాన్యత ఇవ్వాలి: చట్టపరమైన హామీలు: మౌలిక వస తుల కల్పన గడువుకు సంబంధించి ప్రభుత్వానికి చట్టపరమైన నిబంధనలు విధించాలి. తద్వారా భవిష్యత్తులో ప్రభుత్వాలు మారినా రైతుల ఆర్థిక మనుగడకు ఎలాంటి ముప్పు రాకుండా ఉంటుంది. సమానమైన పరిహారం: అసైన్డ్ భూములు కలిగిన పేదలకు కూడా సమానమైన ప్లాట్లను కేటాయించాలి. అలాగే ఉపాధి కోల్పోయిన భూమి లేని కూలీలకు దీర్ఘకాలిక నైపుణ్యా భివృద్ధి శిక్షణ, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలి. పారదర్శకత - గ్రామసభలు: భూ సమీకరణను మరింత విస్తరించే ముందు పారదర్శకంగా గ్రామసభలు నిర్వహించి, ప్రజాభిప్రాయాన్ని సేకరించాలి. స్వతంత్ర సంస్థల ద్వారా సామాజిక ప్రభావ అంచనా పరీక్షలు జరపాలి. చివరగా, భూ సమీకరణ అంటే కేవలం భౌతికంగా భూమిని సేకరించడం మాత్రమే కాదు; అది మానవ గౌరవాన్ని, సామాజిక సమాన త్వాన్ని కాపాడేదిగా ఉండాలి. ఈ లోపాలను సరిదిద్దడంలో ప్రభుత్వం విఫలమైతే, అమరావతి ప్రజల ఆకాంక్షల రాజధానిగా కాకుండా, కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపార కేంద్రంగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.

# ఎన్డీఏ అగైన్ ...గొడ్డలి పార్టీ నెవ్వర్ ఎగైన్

**- నినాదంతో మారుమోగిన క్లస్టర్లు - క్లస్టర్ 6, 7, 8 లలో డిజిటల్ స్క్రీన్లపై మహానాడు లైవ్‌ను వీక్షించిన ఎమ్మెల్యే**

**- మహానాడును విజయవంతం చేసిన తెలుగుదేశం కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు ఎమ్మెల్యే ఆనందరావు**






**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఎన్డీఏ ఎగైన్...గొడ్డలి పార్టీ నెవ్వర్ ఎగైన్. (వచ్చేది మళ్లీ ఎన్డీఏ ప్రభుత్వమే.... గొడ్డలి పార్టీ ఎప్పటికీ రాదు) అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న నినాదంతో మహానాడు క్లాస్టర్ సెంటర్లు మారుమ్రోగాయి. విజయవాడ-మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాల యం వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగిన "హైబ్రిడ్ మహానాడు" కార్యక్రమం సందర్భంగా అమలాపురం నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులలో పండుగ వాతావరణం నెలకొంది. నియోజకవర్గ పరిధిలోని క్లస్టర్ 6, 7, 8 లలో ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్ల ద్వారా మహానాడు ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాలను అమలా పురం శాసనసభ్యులు ఆనందరావు కార్యకర్తలతో కలిసి ఆసక్తిగా వీక్షించారు. మహానాడు వేడుకలలో భాగంగా క్లస్టర్ 6, 7, 8 పరిధిలో పార్టీ ఎదుగు దలకు, విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పలువురు సీనియర్ మరియు ఉత్తమ కార్యకర్తలను ఎమ్మెల్యే ఆనందరావు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేసే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, సీనియర్ల అనుభవం, యువ కార్యకర్తల ఉత్సాహంతో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సాంకేతి కతను వాడుకుంటూ ప్రతి గ్రామాన్ని ప్రతి కార్య కర్తను అనుసంధానం చేస్తూ నిర్వహిస్తున్న ఈ హైబ్రిడ్ మహానాడును ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసిన తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులకు, నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ఆనందరావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లైవ్ ప్రసంగంలో ఇచ్చిన పిలుపు "ఎన్డీఏ అగైన్...గొడ్డలి పార్టీ నెవ్వర్ ఎగైన్" అనే స్లోగన్ క్లస్టర్ వేదికల వద్ద మారుమోగిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఈ మాటలు అన్నప్పుడు డిజిటల్ స్క్రీన్ల ముందున్న కార్యకర్తలు, ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తిందన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన గొడ్డలి సంస్కృతికి కాలం చెల్లిందని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర ప్రగతి, ప్రజా సంక్షేమం సాధ్యమని ఈ మహానాడు ద్వారా మరోసారి స్పష్టమైందని ఆయన అన్నారు. ఈ లైవ్ స్క్రీనింగ్ కార్యక్రమాలను అమలాపురం నియోజక వర్గం పరిధిలో ఏర్పాటుచేసిన 10 క్లస్టర్లలో ముఖ్య నాయకులు, తెలుగు తమ్ముళ్లు, మహిళలు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొని మహానాడు ప్రసంగాలను తిలకించారు.

**ఘనంగా ఎన్టీఆర్ 13వ జయంతి వేడుకలు**

ఓ ప్రక్క మహానాడు సందర్భంగా ముఖ్య నేతల ప్రసంగాలను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు క్లస్టర్ల పరిధిలో రెండు రోజులుగా ఆసక్తిగా తిలకిస్తుండగా గురువారం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 103 వ జయంతి వేడుకలను ఆయా క్లస్టర్లలో నేతలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఢిల్లీ నడివీధులలో తెలుగు వాడి ఆత్మ గౌరవాన్ని ఎలుగెత్తి చాటి పేదవాడి పక్షాన అండగా నిలిచిన నందమూరి తారక రామారావు చేసిన సేవలను నేతలు కొనియా డారు.

# త్యాగానికి ప్రతీక "బక్రీద్"



**సామర్లకోట/పెద్దాపురం, (రాజధాని వార్తలు):** త్యాగానికి, భక్తికి, మరియు దైవచింతనకు నిలువెత్తు రూపమైన 'ఈదుల్‌అజహ్' (బక్రీద్) పండుగ అని ఇమామ్‌లు, ముస్లీమ్ పెద్దలు అన్నారు. సామర్లకోట, పెద్దాపురం పట్టణ ముస్లిం కుటుంబాలు అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను గురువారం ఘనంగా జరుపుకు న్నారు. ఉదయం పెద్దాపురం పట్టణ శివారు కట్టమూరు పుంతలో ఉన్న చారిత్రాత్మక ఈద్గా మెట్టపై, సామర్లకోట పట్టణంలోని అన్ని మసీదుల్లో ముస్లింలు పెద్ద సంఖ్యలో కుటుంబాలుగా తరలి వచ్చి సామూహిక ప్రార్థనలు ఆచరించారు. పెద్దాపురం షాహీ జామియా మస్జిద్ ఇమామ్ మౌలానా అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్, ఇతర ఇమామ్‌ల ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక ప్రార్థనలు అత్యంత క్రమ శిక్షణతో చేపట్టారు. ఈ సందర్భంగా ఇమామ్‌లు ఖుత్బా (ప్రవచనం) పఠిస్తూ, బక్రీద్ పండుగ విశిష్టతను, సమాజానికి అది ఇచ్చే సందేశాన్ని వివరించారు. బక్రీద్ అంటే కేవలం పండుగ మాత్రమే కాదని, అది అల్లాహ్ పట్ల ఉన్న అపారమైన నమ్మ కానికి, త్యాగనిరతికి సంకేతం అన్నారు. "ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం తన కుమారుడైన ఇస్మాయిల్‌ను దైవ ఆజ్ఞ మేరకు బలి ఇవ్వడానికి సిద్ధపడిన మహోన్నత త్యాగాన్ని" స్మరించు కుంటూ ఈ పండుగను జరుపుకుంటారన్నారు. మానవతా విలువ లను కాపాడటం, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం, స్వార్థాన్ని వీడి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడటమే ఈ పండుగ యొక్క అసలు అంతరార్థం అన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ "ఈద్ ముబా రక్" శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ పండుగ సందర్భంగా పేదలకు, బంధువులకు విధిగా దానధర్మాలు (ఖుర్బానీ) చేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సామర్ల కోట మసీదుల. నాయకులు ఎండి సైఫుల్లా, అభీ బుల్లా, ఎండి సఫియుల్లా, ఎండి అబీబుల్లా, మామ, బాషీ, అర్షు, వ్రజావుల్లా, వారిష్, ఉమర్, తోహిద్, స్థానిక మాజీ కౌన్సిలర్ పాలిక కుసుమ చంటిబాబు, పెద్దాపురం జామియా మస్జీద్ ఇమామ్ సాహెబ్ జనాబ్ మౌలానా షరీఫుల్ రహీం రిజ్వి, ఎం ఎల్ అలీ బ్రదర్స్, జామియా మస్జీద్ అధ్యక్షులు సయ్యద ఖాదర్, నవాబ్ జానీ, సుభానీ,బషీర్, బాబులాల్, రఫీ, రిజ్వాన్, మైనుద్దీన్, అన్సర్, మస్తాన్ వలి, షబ్బీర్ హుస్సేన్, అరీఫ్ అలీ, ఈర్షద్ అలీ, అబ్దుల్ రజాక్, షేక్ ముస్తఫా, రబ్బానీ, రౌవుఫ్, పెద్దాపురం జామియా మస్జీద్ ఇమామ్ సాహెబ్ జనాబ్ మౌలానా షరీఫుల్ రహీం రిజ్వి, ఎంఎల్ అలీ బ్రదర్స్, షాహీ జామియా మస్జీద్ అధ్యక్షులు ఎండి ముక్తార్ అలీ, జామియా మస్జీద్ అధ్యక్షులు సయ్యద్ ఖాదర్, నవాబ్ జానీ,సుభానీ, బషీర్, రఫీ, రిజ్వాన్, మైనుద్దీన్, మస్తాన్ వలి, షబ్బీర్ హుస్సేన్, అరీఫ్ అలీ, ఈర్షద్ అలీ, అబ్దుల్ రజాక్, షేక్ రఫీ, రబ్బానీ, రౌవుఫ్, నబీ, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు



**కరప, (రాజధాని వార్తలు):** తెలుగు సినీ రంగాన్ని ప్రపంచానికి చాటిన నటసార్వభౌముడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు మం డలంలోని పలు గ్రామాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయలో ఎన్టీఆర్ చిత్రపటా నికి అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎన్టీఆర్ జీవితం, ఆయన ప్రజాసేవ పట్ల నిబద్ధత, రాష్ట్ర అభివృద్ధికి అందించిన సేవలపై అధికారులు స్పష్టమైన విశ్లేషణ అందించారు. ఎన్టీఆర్ ఆశయాలను సాకారం చేసేందుకు తాము కృషి చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జటావల్లభుల శ్రీనివాస్, ఉప అభివృద్ధి అధికారి సలాది వెంకట నివాసరావు, పరిపాలన అధికారి జి.బి.ఎల్.నరసింహం, ఏ పి ఓ ఆర్.ప్రభాకరరావు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఎన్ఆర్ఈ జీఎస్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు హాజరై ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిన టిడిపి కార్యకర్తలు**



**అల్లవరం, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీని స్థాపించి ఢిల్లీ వీధులలో తెలుగువాడి ఆత్మ గౌరవాన్ని ఎలుగెత్తి చాటి పేదవాడి పక్షాన నిలిచి అందరి నోట అన్న ఎన్టీఆర్ అనిపించుకున్న దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామా రావు 103వ జయంతి వేడుకలను వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. ఓడలరేవు టిడిపి కార్యాలయంలో గురువారం పార్టీ కార్యకర్తలు ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంచారు. పేదవాడు కడుపునిండా పట్టెడు అన్నం తినేందుకు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి పస్తులు లేకుండా చేసిన కీర్తి ఎన్టీఆర్‌కే దక్కుతుందని కొని యాడారు. స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కు, ప్రజలను ఇబ్బందు లకు గురి చేసే మునసిబు కరణాల వ్యవస్థను రద్దు చేసి మండలాలను ఏర్పాటుచేసి తహసి ల్దార్ వ్యవస్థతో పాటు అనేక సంస్కరణలను ప్రవేశపెట్టి పేదవాడి పక్షాన నిలిచిన ఎన్టీఆర్ ను పార్టీ శ్రేణులు స్మరించుకున్నాయి. ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినదించారు ఈ కార్యక్రమంలో పిన పోతు రామకృష్ణ, కలిగితి సత్యనారాయణ, తారాడి ఉమామహేశ్వరరావు, అవనిగడ్డ వెంకటరాజు, పొన్నమండ ఏసుబాబు,అవనిగడ్డ సత్తిరాజు (తా తాలు), పెచ్చెట్టి రామకృష్ణ, కోలా అర్జునరావు, తాడి కమలనాభం, కామాడి గంగ భవాని, బడుగు సత్యనారాయణ గుబ్బల శ్రీనివాస్,తోటేశివరావు, రేఖడి సోమరాజు, కొప్పాడి రాంబాబు, చిలకలపూడి నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో ఐపీఎల్ ఫ్యాన్ పార్క్ సందడి

**- ఉచిత ప్రవేశంతో వినోద కార్యక్రమాలు**



**కాకినాడ, (రాజధాని వార్తలు):** టాటా ఐపీ ఎల్-2026 ఫ్యాన్ పార్క్ ద్వారా క్రికెట్ అభిమానులకు స్టేడియంలో మ్యాచ్ వీక్షిస్తున్న అనుభూతిని అందిస్తున్నామని బీసీసీఐ క్రికెట్ ఆపరేషన్స్ అధి కారి అనంత దత్త తెలిపారు. గురువారం కాకినాడ కృషి భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐపీఎల్‌ను మరింత మంది అభిమానులకు చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ నెల 29, 31 తేదీల్లో డీఎస్ఏ గ్రౌండ్స్‌లోని జిల్లా క్రీడా మైదానంలో భారీ స్థాయిలో ఫ్యాన్ పార్క్ కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. భారీ ఎల్ఈడీ స్క్రీన్లపై ప్రత్యక్ష ప్రసారాల ద్వారా అభిమానులు స్టేడియంలో కూర్చొని మ్యాచ్ వీక్షిస్తున్నట్టే అనుభూతి పొందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈసారి గత సీజన్‌లతో పోలిస్తే మరింత విస్తృత స్థాయిలో ఫ్యాన్ పార్క్ నిర్వహిస్తున్నామని, దేశవ్యా ప్తంగా 50 నగరాల్లో అభిమానులకు ఐపీఎల్ ఉత్సాహాన్ని చేరవేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్రవేశం పూర్తిగా ఉ చితమని పేర్కొన్న అనంత దత్త, మ్యాచ్‌లతో పాటు సంగీత కార్యక్రమాలు, ఫుడ్ స్టాల్స్, ఐపీఎల్ మర్చం డైజ్, వినోదాత్మక ఈవెంట్లు అభిమానులను ఆకట్టుకునేలా ఉంటాయని చెప్పారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఆహ్లాదకర వాతావరణంలో మ్యాచ్‌లను ఆస్వాదించే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. అభిమానుల ఉత్సాహమే ఐపీఎల్ విజయానికి ప్రధాన బలం. ఫ్యాన్ పార్క్ ద్వారా చిన్న పట్టణాల్లో కూడా ఐపీఎల్ సంబరాలను తీసుకెళ్తున్నాం. ఈసారి దేశవ్యాప్తంగా 10 లక్షలకు పైగా అభిమానులు ఈ కార్యక్రమాలను సందర్శించే అవకాశం ఉంది" అని ఆయన పేర్కొన్నారు. ఈడీసీఏ అధ్యక్షుడు తలాటం హరీష్ మాట్లాడుతూ, ఫ్యాన్ పార్క్ క్రికెట్ అభిమానులకు పండుగ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయన్నారు. స్టేడియాలకు వెళ్లలేని అభిమానులు తమ నగరంలోనే పెద్ద తెరలపై మ్యాచ్‌లను వీక్షిస్తూ ఐపీఎల్ జోష్‌ను ఆస్వాదించే అవకాశం పొందుతున్నా రని చెప్పారు. యువత, చిన్నారులు, కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, చిన్నారుల కోసం ప్రత్యేక గేమ్ జోన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల కార్య క్రమాల్లో ప్రత్యేక లక్కీ డ్రా నిర్వహించి, విజేతలకు క్రికెట్ ఆటగాళ్ల సంతకాలతో కూడిన జెర్సీలను బహుమతిగా అందజే యనున్నట్లు వెల్లడించారు. కాకినాడలో జరగనున్న ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌కు అభిమానులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తలాటం హరీష్ పిలుపునిచ్చారు. అభిమానుల కోసం అన్ని సౌకర్యాలతో పాటు భద్రతా ఏర్పాట్లు కూడా ప్రత్యేకంగా చేపడుతున్నామని తెలిపారు. ఐపీఎల్ ఫ్యాన్ పార్క్ ద్వారా యువతలో క్రికెట్‌పై మరింత ఆసక్తి పెరు గుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# సుహాసిని ఫిట్‌నెస్ సీక్రెట్ ఇదేనా? 63 ఏళ్ల వయసులోనూ ఫుల్ ఎనర్జీ!



వయసు పెరిగేకొద్దీ చాలామంది తమ శారీరక చురుకుదనాన్ని తగ్గించుకుంటారు. కానీ కొందరు మాత్రం వయసును నెంబర్‌గానే తీసుకుని కొత్త విషయాలను నేర్చుకుంటూ జీవితాన్ని ఆస్వాదిస్తుంటారు. అలాంటి వారిలో ప్రముఖ నటి సుహాసిని మణిరత్నం ఒకరు. 63 ఏళ్ల వయసులో కూడా ఆమె జుంబా, సాల్సా వంటి డాన్స్ ఫార్మ్స్‌తో పాటు 63 ఏళ్ల వయసులో భరతనాట్యం నేర్చుకోవడం ప్రారంభించడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. రీసెంట్‌గా రైటర్ సుధా మీనన్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న సుహాసిని తన ఫిట్‌నెస్ జర్నీ గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "నేను జుంబా చేస్తాను. సాల్సా చేస్తాను. 63 ఏళ్ల వయసులో భరతనాట్యం నేర్చుకోవడం మొదలుపెట్టాను. నా టీచర్ మీరు అరంగేట్రానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కానీ నేను ప్రేక్షకుల కోసం కాదు, నా కోసం నేనే నాట్యం చేస్తున్నానని" చెప్పానంటూ సుహాసిని చెప్పిన మాటలు ఎంతో మందిని ప్రేరేపిస్తున్నాయి. వయసు పెరిగినా కొత్తగా నేర్చుకోవాలనే తపన ఉంటే ఏదైనా సాధ్యమేనని ఆమె మరోసారి నిరూపించారు. ముఖ్యంగా భరతనాట్యం వంటి కఠినమైన శాస్త్రీయ నృత్యాన్ని ఈ వయసులో ప్రారంభించడం ఎంతో మందికి ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఆరోగ్య నిపుణులు కూడా సుహాసిని నిర్ణయాన్ని ప్రశంసిస్తున్నారు. వయసు ఒక్కటే పరిమితి కాదు. వ్యక్తిగత ఫిట్‌నెస్, మెడికల్ హిస్టరీ ముఖ్యమైనవి. భరతనాట్యం వంటి నృత్యాలకు శరీర బలం, సమతుల్యత, ఫ్లెక్సిబిలిటీ అవసరమని, సరైన మార్గదర్శకత్వంలో క్రమంగా నేర్చుకుంటే ఇవి కండరాల బలం పెంచడంతో పాటూ మొబిలిటీ మెరుగుపరచడంలో సహాయపడతాయన్నారు.


అయితే ఒక్కసారిగా ఎక్కువగా ప్రాక్టీస్ చేయడం వల్ల మోకాళ్లు, కాళ్ల మడమలు, నడుముపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా భరతనా ట్యంలో ఉండే డీప్ నీ బెండ్స్, స్టాంపింగ్ మూమెంట్స్, ఫుట్ వర్క్ కారణంగా మోకాళ్ల సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని కూడా వారు సూచిస్తున్నారు. అయితే సరైన టెక్నిక్, క్రమశిక్షణ, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టితే డ్యాన్స్ వయసుతో సంబంధం లేకుండా జీవితానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు. డాన్స్ కేవలం వినోదం మాత్రమే కాదు, అది మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, ఆత్మ విశ్వాసాన్ని పెంచడంలో, ఒత్తిడిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కాగా సుహాసిని చెప్పిన తాను ఆడియన్స్ కోసం కాదు, తన కోసమే డాన్స్ చేస్తున్నాననే మాటలు జీవితాన్ని ఆస్వాదించాలనుకునే ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప సందేశంగా మారాయి.

# డెనిమ్ అవుట్ ఫిట్‌లో బుట్టబొమ్మ అందాలు!



అవకాశాలు లేకపోయినా సోషల్ మీడియా ద్వారా గ్లామర్ వలకబోస్తూ అందచందాలతో సోషల్ మీడియాలో మంట రాజేస్తున్నారు సెలబ్రిటీలు. మరి కొంతమంది వరుస సినిమా అవకాశాలు అందుకుంటూ తమ సినిమా షెడ్యూల్స్ తో బిజీగా ఉన్నా అభిమానులను అలరించడానికి నిత్యం రకరకాల ఫోటోషూట్లతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. అలాంటి వారిలో బుట్టబొమ్మ అలియాస్ పూజా హెగ్డే కూడా ఒకరు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో అలా వైకుంఠపురంలో అనే చిత్రంలో అల్లు అర్జున్ సరసన నటించి బుట్ట బొమ్మగా ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఒకప్పుడు తెలుగులో తన అందచందాలతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకున్న పూజా హెగ్డే ఆచార్య, ఎఫ్ 3 చిత్రాల తర్వాత మళ్లీ తెలుగులో అవకాశాలు అందుకోలేదు. కానీ బాలీవుడ్, హాలీవుడ్‌లో వరుస అవకాశాలు అందుకుంటూ బిజీగా మారిన ఈమె తాజాగా హిందీలో హై జవానీతో ఇష్క్ హోనా హై అనే సినిమాలో నటించింది. వరుణ్ ధావన్, మృణాల్ ఠాగూర్, పూజా హెగ్డే కలయికలో వస్తున్న ఈ సినిమా జూన్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. డేవిడ్ ధావన్ దర్శకత్వంలో రమేష్ తౌరాణి నిర్మాణంలో వస్తున్న ఈ సినిమాపై అంచనాలు కూడా భారీగానే ఉన్నాయి. రొమాంటిక్ డ్రామాగా వస్తున్న ఈ సినిమా నుండి విడుదలైన పాటలు, గ్లింప్స్ , టీజర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న విషయం తెలిసిందే. అటు ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇటు హీరోయిన్స్ కూడా సోషల్ మీడియా వేదికగా ప్రమోషన్స్ మొదలుపెట్టారు. అందులో భాగంగానే ఇలా గ్లామర్ ఫోటోషూట్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. అలా బుట్ట బొమ్మ కూడా తాజా లుక్‌లో కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకుంది. డెనిమ్ టాప్ అండ్ బాటమ్ ధరించి జుట్టును వదిలేసి.. గోళ్లు కొరుకుతూ స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. మరికొన్ని ఫోటోలలో ఏదో తీక్షణంగా ఆలోచిస్తున్నట్టు వాటిని పంచుకుంది. భిన్న భిన్నమైన ఫోటోలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది పూజా హెగ్డే. మొత్తానికైతే ఇలా డెనిమ్ అవుట్ ఫిట్‌లో అందాలతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసింది. పూజా హెగ్డే ప్రస్తుత సినిమాల విషయానికి వస్తే.. తమిళ్లో చివరిగా కూలీ సినిమాలో స్పెషల్ సాంగ్ చేసి అందర్నీ ఆకట్టుకున్న ఈమె.. విజయ్ దళపతి జననాయగన్ సినిమాలో నటించింది. ఈ సినిమా త్వరలో విడుదలకు సిద్ధం కానుంది. అలాగే తమిళంలో కాంచన4లో కూడా నటిస్తున్న ఈమె.. తెలుగులో డిక్యూ41 సినిమాలో నటిస్తోంది. మొత్తానికైతే ఇప్పుడు భాషతో సంబంధం లేకుండా పాన్ ఇండియా వైడ్ అవకాశాలు అందుకుంటూ మళ్లీ బిజీగా మారింది పూజా హెగ్డే. మరి ఈ సినిమాలతో పూర్వ వైభవాన్ని దక్కించుకోవాలని అభిమానులు కూడా ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు.

# పాలరాతి శిల్పంలా మెరిసిపోతున్న జాన్వీ కపూర్!



దివంగత నటీమణి..అందాలతార అతిలోకసుందరి శ్రీదేవి గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతో నటనతో యావత్ దేశ ప్రజలను తన అభిమానులుగా మార్చుకుంది.. అలాంటి ఈమె మన మధ్య లేకపోయినా ఆమె లేని లోటును ఆమె కూతురు జాన్వీ కపూర్ భర్తీ చేసే ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. అలా నటనతోనే కాదు అందాలతో ఆకట్టుకుంటూ తల్లిని తలపిస్తూ అభిమానులకు మంచి ఎంటర్టైన్మెంట్ ఇస్తోంది ఈ ముద్దుగుమ్మ. బాలీవుడ్లో పలు సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరించిన జాన్వీ కపూర్ తెలుగులో కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర చిత్రం ద్వారా తొలిసారి తెలుగు ప్రేక్షకులను పలకరించి.. తెలుగు అభిమానుల హృదయాలను దోచుకుంది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించిన జాన్వి కపూర్.. ప్రస్తుతం బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న పెద్ది సినిమాలో హీరోయిన్గా అవకాశం దక్కించుకుంది.ఇందులో అచ్చియమ్మ అనే పల్లెటూరి అమ్మాయి పాత్రలో నటిస్తోంది జాన్వీ కపూర్. జూన్ 4వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో వరుస ప్రమోషనల్ కార్యక్రమాలను చేపట్టారు చిత్ర బృందం. అందులో భాగంగానే ఎవరికి వారు సినిమా విశేషాలను పంచుకుంటూ ఆకట్టుకుంటున్నారు. ఒకవైపు అప్పలసూరి పాత్రతో మరోసారి తనను తాను నిరూపించుకోవడానికి సిద్ధమైన జగపతిబాబు వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తుంటే.. ఇటు అందాల తార జాన్వీ కపూర్ మాత్రం సోషల్ మీడియా వేదికగా లేటెస్ట్ ట్రెండీ ఔట్ఫిట్స్‌తో అటు ఫ్యాషన్ ప్రియులను ఇటు ప్రమోషన్స్ తో సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అలా తాజాగా మరో ట్రెండీ ఔట్ఫిట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది జాన్వీ కపూర్.. తాజాగా అనామికా ఖన్నా డిజైన్ చేసిన తెలుపు రంగు ఐవరీ చీరను ధరించింది. తెల్లని పలుచని వస్త్రంపై చక్కటి హెవీ ఎంబ్రాయిడరీ డిజైన్ చేశారు. స్కాల్లప్ లేస్ డీటెయిల్‌తో ఈ చీరను పూర్తి చేశారు. దీనికి కాంబినేషన్లో అంతే హెవీగా డిజైన్ చేసిన స్లీవ్ లెస్ బ్లౌజ్ ధరించి ఆకట్టుకుంది. ఇక జుట్టును వేవ్ చేసిన ఈమె.. వైట్ గోల్డెన్ మిక్స్ చెవి దిద్దులను ధరించింది. నెక్ ను సింపుల్గా, బోసిగా ఉంచేసిన ఈమె.. ఈ లుక్కులో చూస్తుంటే పాలరాతి శిల్పంలా చెక్కబడిందేమో అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

# బాబాయ్ కోసం అబ్బాయ్ ప్లాన్ ఏంటి?



మెగా కుటుంబంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ మధ్య ఉన్న బాండింగ్ గురించి అందరికీ తెలిసిందే. బాబాయ్‌పై చరణ్‌కు ఉన్న అభిమానాన్ని ఆయన పలుమార్లు వ్యక్తం చేశారు. ఇప్పుడు అదే బాండింగ్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. చరణ్ నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదలకు ముందే పవన్ కళ్యాణ్ కోసం స్పెషల్ ప్రీమియర్ షో ప్లాన్ చేస్తున్నారనే వార్తలు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. నిజానికి రామ్ చరణ్ చిన్నప్పటి నుంచే పవన్ కళ్యాణ్ ను చాలా ఇష్టపడతారని మెగా అభిమానులు అందరికీ తెలిసిందే. పలు సందర్భాల్లో పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడినప్పుడు చరణ్ కళ్లలో కనిపించే గౌరవం అభిమానులను తెగ ఆకట్టుకుంటుంది. పవన్ కూడా చరణ్ పై ప్రత్యేకమైన ప్రేమ చూపిస్తుంటారు. మగధీర నుంచి ఇప్పటి వరకు చరణ్ కెరీర్ లో వచ్చిన అనేక ముఖ్యమైన సందర్భాల్లో పవన్ తన మద్దతు తెలియజేశారు. అదే విధంగా పవన్ సినిమాలు, పొలిటికల్ జర్నీ విషయంలో చరణ్ కూడా ఎప్పుడూ అండగా నిలుస్తున్నారు. ఆ విషయం అందరికీ తెలిసిందే ఇప్పుడు పెద్ది విషయంలో కూడా బాబాయ్– అబ్బాయి బాండింగ్ మరోసారి కనిపిస్తోందనే చర్చ జరుగుతోంది. భారీ అంచనాల మధ్య తెరకెక్కిన ఆ సినిమాను ముందుగా చిరంజీవి, పవన్ కళ్యాణ్‌కు చూపించాలని చరణ్ భావిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఫ్యామిలీ మెంబర్స్ అభిప్రాయం తనకు ఎంతో ముఖ్యమని భావించే రామ్ చరణ్.. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ రియాక్షన్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.

ఇక దర్శకుడు బుచ్చిబాబు సనా తెరకెక్కించిన పెద్ది.. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందిన స్పోర్ట్స్ డ్రామా. గేమ్ ఛేంజర్ తర్వాత వస్తున్న సినిమా కావడంతో చరణ్ ఆ ప్రాజెక్టును ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు తెలుస్తోంది. బాక్సాఫీస్ వద్ద భారీ హిట్ అందుకుని స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు చరణ్. అభిమానుల్లో కూడా పెద్ది సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. మరోవైపు ఉప్పెన తర్వాత బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న మూవీ కావడంతో టాలీవుడ్ ఇండస్ట్రీ దృష్టి కూడా ఉంది. అయితే సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా.. శివరాజ్ కుమార్, జగపతిబాబు, బొమన్ ఇరానీ, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం సినిమాకు మరింత క్రేజ్ తీసుకొచ్చింది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ఐదు భాషల్లో విడుదల కానున్న పెద్ది కోసం ఇప్పటికే మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే సినిమా విడుదలకు ముందే పవన్ కళ్యాణ్ కోసం ప్రత్యేక షో ఉంటుందనే వార్తతో సోషల్ మీడియాలో మరింత హైప్ పెరిగింది. అయితే దీనిపై అఫిషియల్ అనౌన్స్మెంట్ మాత్రం ఇంకా రావాల్సి ఉంది.

# స్టేడియం అభివృద్ధికి ఎమ్మెల్యే సునీల్ కుమార్ చేయూత అభినందనీయం

## - వాకర్స్ అసోసియేషన్ నిర్వాహకులు వేగూరు రాజేంద్రప్రసాద్



**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంకు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్ని వసతులు కల్పించి అభివృద్ధి చేయడం అభినందనీయమని వాకర్స్ అసోసియేషన్ నిర్వాహకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ చేసిన సేవకు గుర్తుగా ఆయన స్నేహితుల ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీ నుండి మే నెల 2వ తేదీ వరకు ఎమ్మెల్యే కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని వాకర్స్ అసోసియేషన్ నిర్వాహకులు వేగూరు రాజేంద్రప్రసాద్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని అశోక్ నగర్‌లో ఉన్న ఎమ్మెల్యే సునీల్ కుమార్ నివాసం వద్ద శనగా మస్తాన్ సహకారంతో జూనియర్ క్రికెట్ ప్లేయర్‌కు అందించిన టి షర్టులను ఎమ్మెల్యే సునీల్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషంగా ఉందని వాకర్స్ అసోసియేషన్ నిర్వాహకులు వేగూరు రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్యే స్నేహితులు మాట్లాడుతూ 50 లక్షల రూపాయలకు పైగా స్టేడియంలో అనేక వసతులు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఏర్పాటు చేశారని దీనికి గుర్తుగా 29వ తేదీ నుండి రెండవ తేదీ వరకు హాకీ, వాలీబాల్, క్రికెట్, ఎమ్మెల్యే కప్పు పేరుతో పోటీలో నిర్వహిస్తున్నామని తెలిపారు. 29వ తేదీ హాకీ టోర్నమెంటు 30, 31 తేదీల్లో వాలీబాల్ క్రికెట్ టీమ్స్ పోటీ పడతాయి అన్నారు. అదేవిధంగా ఒకటో తేదీ రెండో తేదీన సీనియర్ క్రికెటర్లకు పోటీలు ఉంటాయని రెండవ తేదీ సాయంత్రం ఎమ్మెల్యే చేతుల మీదగా విజేతలకు బహుమతి ప్రజల మధ్య కార్యక్ర మం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ సుమన్ రెడ్డి, లవ కుమార్ రవికుమార్, నారాయణ విజయకుమార్, సిఏ శేఖర్ బాబు ఎస్సై తిరుపతయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే సీఎం అయిన ఘనత ఎన్టీఆర్‌దే

## - ఎమ్మెల్యే సునీల్ కుమార్





**గూడూరు, (రాజధాని వార్తలు):** దేశంలో ఎక్కడా లేనివిధంగా కాంగ్రెస్ పార్టీ విధానాలను వ్యతిరేకిస్తూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి అయిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావుకి దక్కుతుందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు 103వ జయంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించిన అనంతరం పి.వి.ఆర్ కల్యాణ మండపంలో జరిగిన మహానాడు వర్చువల్ సమావేశంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి అయి చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. మూడు సార్లు ముఖ్యమంత్రి అయి ప్రజల గుండెల్లో నిలిచిన ఆయన ఒక దేవుడని, మంచి మనిషి అని ఎమ్మెల్యే కొనియాడారు. ఎన్టీఆర్ ఆశీస్సులతో రానున్న రోజుల్లో ఈ రాష్ట్రానికి నారా లోకేష్ నాయకుడు అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు ఇస్తామని లోకేష్ ఇచ్చిన హామీని సంతోషదాయకమన్నారు. అదేవిధంగా 2024 లో ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగుల కోసం 15,000 టీచర్ పోస్టుల భర్తీతో పాటు విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు తెచ్చినందుకు నారా లోకేష్‌కు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన నిర్ణయాలను కొనియాడారు. మహానాడు కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా అపూర్వ స్పందన లభించిందని ఎమ్మెల్యే వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1,875 క్లస్టర్లలో నిన్న ఒక్కరోజే 7 లక్షల 50 వేల మంది వర్చువల్‌గా వీక్షించడం ఒక రికార్డని చెప్పారు. అలాగే పార్టీకి రూ. 11 కోట్ల 51 లక్షల విరాళాలు వచ్చాయని తెలిపారు. చివరగా, గూడూరులో త్వరలోనే టిడిపి కార్యాలయ భవన నిర్మాణానికి, అలాగే ప్రత్యేకంగా ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్నట్లు ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెల్లడించారు. అదే విధంగా చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో మినీ మహానాడు కార్యక్రమాలు ఘనంగా జరిగాయన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శీలం కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బిల్లు చెంచు రామయ్య తిరుపతి పార్లమెంటు జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ రహీం, గూడూరు పట్టణ రూరల్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు వెంకటేశ్వరరాజు, రవీంద్ర రెడ్డి, ప్రణీత్ యాదవ్ నియోజకవర్గంలోని కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చేసేపనిలో బహుముఖ ప్రజ్ఞాశాలి...సర్వీసు రూల్స్ పై అపార అనుభవం ఆయన సొంతం

## - సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్









**విజయవాడ, (రాజధాని వార్తలు):** సమాచార పౌర సంబంధాల శాఖలో సుదీర్ఘ కాలం పాటు విశేష సేవలు అందించిన పి. కిరణ్ కుమార్ శాఖకు ఒక ఆదర్శమని డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ అన్నారు. శుక్రవారం విజయవాడ ఎన్టీఆర్ పరిపాలనా భవనంలో ఉన్న కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు పి. కిరణ్ కుమార్ పదవీ విరమణ కార్యక్రమానికి సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ మాట్లాడుతూ... 33 ఏళ్లపాటు ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ శుక్రవారం సమాచార పౌర సంబంధాల శాఖలో ఆయన పదవీ విరమణ సందర్భంగా శాఖ తరఫున ఘనంగా సత్కరించారు. ఒకే సమయంలో విభిన్న విభాగాల బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించేవారని ఆయన తెలిపారు. అవుట్‌డోర్ పబ్లిసిటీ, అడ్మినిస్ట్రేషన్, ఢిల్లీ విభాగాలు, ఫోటోగ్రఫీ, క్యాబినెట్ మీటింగ్ బ్రీఫింగ్స్, రిపబ్లిక్ డే శకటాల రూపకల్పనతో పాటు అసోసియేషన్ బాధ్యతలను కూడా ఆయన ఏకకాలంలో విజయవంతంగా నిర్వహించి తన ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. శాఖకు సంబంధించిన ప్రతి జీవో, రూల్స్ పూర్తి హిస్టరీని ఆయన వేళ్లపై ఉంచుకునేవారన్నారు. అనేక చట్టాలు, నిబంధనల రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారని, నిబంధనలపై ఆయనకున్న పట్టు శాఖకు ఎంతో మేలు చేసిందని కొనియాడారు. 2023 తో పోలిస్తే, ఆ తర్వాత జరిగిన అతిపెద్ద 'పార్టనర్‌షిప్ సమ్మిట్' అని, మీడియా మేనేజ్‌మెంట్, కవరేజ్ బాధ్యతలను ఎలాంటి లోపాలు లేకుండా కిరణ్ కుమార్ విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక బ్రాండ్‌గా నిలబెట్టడంలో ఈ సమ్మిట్ విజయం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో దేశ రాజధాని వేదికగా ఎంతో ఆకట్టుకున్న ఆంధ్రప్రదేశ్ 'ఏటికొప్పాక' శకటం డిజైన్, ప్రదర్శన వెనుక కిరణ్ కుమార్ నిరంతర శ్రమ, సృజనాత్మకత దాగి ఉన్నాయని ప్రశంసించారు. సుదీర్ఘ సర్వీస్‌లో ఉంటూనే ఆయన నిరంతరం కొత్త విషయాలను నేర్చుకునేందుకు ఆసక్తి చూపేవారన్నారు. అందులో భాగంగానే లా, క్రిమినాలజీ వంటి మరెన్నో కోర్సులు చేస్తూ నిరంతరం తన నైపుణ్యాలను అప్‌స్కిల్లింగ్ చేసుకున్నారని డైరెక్టర్ గుర్తుచేశారు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు కుటుంబం కంటే పనికే మొదటి ప్రాధాన్యత ఇచ్చి, శాఖ ఉన్నతి కోసం ఆయన నిరంతరం శ్రమించారన్నారు. 33 ఏళ్లపాటు ఆయన అందించిన అద్భుతమైన సేవలు శాఖ చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. కిరణ్ కుమార్ లోని సినియారిటీ, సిన్సియారిటీని, మల్టీ టాస్కింగ్ నైపుణ్యాలను శాఖలోని యువ సిబ్బంది అందరూ అలవర్చుకోవాలని డైరెక్టర్ పిలుపునిచ్చారు. అధికారిక బాధ్యతల నుండి విరమణ పొందుతున్న ఆయన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఎంతో సంతోషంగా, ఆరోగ్యంగా గడపాలని సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ తెలియ జేశారు. పదవీ విరమణ చేస్తున్న అదనపు సంచాలకులు (ఇంచార్జి) పోతుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ... డెడికేషన్, డివోషన్, డిటర్మినేషన్ అనే త్రీడీ సూత్రాలతోనే తాను పనిచేశానని, పీఆర్వోలకు జర్నలిజం పరిజ్ఞానం ఎంతో అవసరమన్నారు. బోధన, చట్టంపై ఆసక్తి ఉన్నా, అనుకోకుండా జర్నలిజం పూర్తి చేసి ఈ శాఖలోకి వచ్చానని.. ఇక్కడ పనిచేయడం వల్లే నలుగురు రాష్ట్రపతులు, ముగ్గురు ప్రధానమంత్రులను కలిసే అరుదైన అవకాశం దక్కిందని గుర్తుచేసుకున్నారు. పుట్టపర్తి వేడుకలు, పుష్కరాల వంటి సమయాల్లో వివిధ ప్రణాళికలతో ట్రాఫిక్, మీడియా సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు వివరించారు. వైఎస్సార్ హయాంలో కేజీ బేసిన్ కేసు కోసం తన సేవలను ప్రత్యేకంగా ఉపయోగించుకున్నారన్నారు. విధి నిర్వహణలో నిరంతరం నిమగ్నమవ్వడం వల్ల కుటుంబానికి సమయం ఇవ్వలేకపోయానని, తండ్రిని కూడా కోల్పోవాల్సి వచ్చిందని భావోద్వేగానికి లోనయ్యారు.

తన విజయాలన్నీ టీమ్ వర్క్ వల్లే సాధ్యమయ్యా యన్నారు. శాఖలో 'పాసింగ్ క్లౌడ్' లా కాకుండా, వెళ్ళిన ప్రతి చోటా చెరగని ముద్ర వేసే 'రైనీ క్లౌడ్' లా ఉండాలని పిలుపుని చ్చారు. భవిష్యత్తులో ఈ వింగ్‌ను నడపడానికి అందిపుచ్చుకునేలా ఉత్తమమైన వారు శాఖలో ఉన్నారన్నారు. పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసినవారిలో జాయింట్ డైరెక్టర్లు ఐ.సూర్య చంద్రరావు, సీఐఈ ఓ.మధుసూధన, ఆర్ఐఈ కృష్ణా రెడ్డి, డాక్టర్ టి.నాగరాజ, డిప్యూటీ డైరెక్టర్లు పి. వెంకట్రాజ్ గౌడ్, డి. రమేశ్, అసిస్టెంట్ డైరెక్టర్లు ఏఎస్ వీరభద్రరావు, పి. రాజశేఖర్, డాక్టర్ కె.తిరుపాలయ్య, ఎస్వీ మోహన్ రావు, గణాంక విభాగం ఏవో పి.సుదర్శనరావు, జేఏవో ఎమ్. నాగరాజు, సీనియర్ పాత్రికేయులు, వివిధ జర్నలిస్ట్ సంఘాలు, పలువురు పబ్లిషర్స్, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొని ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, అభినందనలు తెలిపారు.

# వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యానికి రక్ష

## - మెప్మా సి ఎం ఎం చందన



**గూడూరు, (రాజధాని వార్తలు):** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన ఉంటే ఆరోగ్యానికి రక్ష అని గూడూరు మెప్మా సీఎంఎం చందన సూచించారు. గురువారం గూడూరు పట్టణంలోని మెప్మా కార్యాలయంలో పొదుపు మహిళలకు పరిశుభ్రత దినోత్సవంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిరక్షణ, ఆరోగ్య పరిరక్షణపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. రుతుస్రావ అనుకూలం ప్రపంచం కోసం మనమందరం ఒకటవదాం అని నినాదంతో ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఓ ఉష, ఆశా వాలంటీరు, టిఎల్ఎఫ్-1 అధ్యక్షులు సులోచనమ్మ, టి ఎల్ ఎఫ్ ఆర్ పిలు లక్ష్మి, సుజాత, ఎస్ ఎల్ ఎఫ్ ఆర్ పిలు, ఎస్ హెచ్ జి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ యాత్ర చేస్తే కాంగ్రెస్ ఎందుకు భయపడుతుంది: బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి

## - బీజేపీ యాత్ర చేస్తే కాంగ్రెస్ ఎందుకు భయపడుతుంది : బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అడ్మినిస్ట్రేషన్‌పై కంట్రోల్ లేదని అసెంబ్లీలో బీజేపీ శాసన సభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో దోపిడి రాజ్యం నడుస్తోందని విమర్శించారు. రైతుల వద్ద ధాన్యాన్ని కేంద్రం కొనుగోలు చేయలేకపోతే.. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయలేదా? అని రేవంత్ సర్కార్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతాంగం పడుతున్న బాధలు తెలుసుకునేందుకు 'రైతు గోస – బీజేపీ భరోసా' పేరుతో యాత్ర చేపట్టామన్నారు. నాలుగు రోజుల పాటు అనేక జిల్లాల్లో పర్యటించి.. రైతాంగం ఆర్తనాదాలు విన్నామని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లు 80 శాతం పూర్తి అయ్యాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని.. కానీ తాము చేసిన ఈ యాత్రలో 80 శాతం ధాన్యం కుప్పలు పేరుకుపోయి కనిపించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పోరాటం చేయగానే.. ప్రభుత్వం సమీక్షలు, జిల్లాల్లో కల్లాల బాట పడుతుందని ఆరోపించారు. ఇవే సమీక్షలు, పర్యటనలు మంత్రులు ముందే చేస్తే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇసుక, సిమెంట్ లారీలను ముందే ఆపి ధాన్యం సేకరణ ఎందుకు చేయలేదని ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. రైతులే గన్నీ బ్యాగులు కొనే పరిస్థితి లేదన్నారు. లారీ, హామాలీల ఖర్చు రైతులే చెల్లిస్తున్నారని తద్వారా రైతాంగం శ్రమను ఈ విధంగా దోపిడీ చేస్తున్నారని చెప్పారు. చివరి గింజ వరకు కొనే బాధ్యత నాదని ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు చేతకాకపోతే ముఖ్యమంత్రి పీఠం నుంచి దిగిపోమ్మని గత సీఎం కేసీఆర్‌ను డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి.. ప్రస్తుతం ఎందుకు కొనుగోలు చేయడం లేదని సందేహం వ్యక్తం చేశారు. గద్దెనెక్కగానే రేవంత్ రెడ్డి గద్దలా మారిపోయారంటూ తెలంగాణ ముఖ్యమంత్రిపై నిప్పులు చెరిగారు. ఓటు బ్యాంకు కోసమే రైతులను వాడుకుంటున్నారని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన యూరియాను కూడా సక్రమంగా ఇవ్వకుండా.. యాప్ పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వయసు మీరి, బుద్ధి మందగించిందని.. అందుకే బీజేపీని విమర్శిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పదవుల కోసం, సూట్ కేసులు మోయడానికి కాంగ్రెస్ నేతలు ఢిల్లీ యాత్రలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ధాన్యం కొనుగోళ్లపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని.. మంత్రులు ఉత్తమ్, తుమ్మల చర్చకు వస్తారా? అంటూ బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి సవాల్ విసిరారు. బీజేపీ యాత్ర చేస్తే కాంగ్రెస్ ఎందుకు భయపడుతుందంటూ సందేహం వ్యక్తం చేశారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పెట్రోల్, డీజల్‌పై అవగాహన లేదని ఎద్దేవా చేశారు. పెట్రోల్, డీజల్‌పై 30 శాతం వ్యాట్ ఎందుకు తగ్గించడం లేదంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. రైతు వడదెబ్బతో చనిపోతే మంత్రులు వెళ్లి పరామర్శించారా?.. ఎక్స్‌గ్రేషియా ప్రకటించారా? అని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. సన్ ఫ్లవర్, శనగలు కొనుగోలు చేస్తున్నామని మంత్రి తుమ్మల చెబుతున్నారని.. అందుకు సంబంధించిన కౌంటర్ ఎక్కడ పెట్టారో చూపించాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES


- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఐన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# నున్నలో పేద విద్యార్థుల కోసం ఆశాదీపం

**- భారీ హాస్టల్ భవన నిర్మాణానికి ముమ్మర సన్నాహాలు - అనుమతుల కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేస్తా - ఎంపీ సానా సతీష్ బాబు హామీ - పేద విద్యార్థుల కష్టాలను గమనించాం.. నాణ్యమైన వసతి కల్పనలో వెనక్కి తగ్గేదే లేదు : మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ - విద్యార్థుల వసతి సమస్యలకు చెక్ : రాయల్ సర్వీస్ ట్రస్ట్ సేవలపై వెల్లువెత్తిన ప్రశంసలు**





**విజయవాడ, (రాజధాని వార్తలు):** గ్రామీణ ప్రాంతాల నుంచి విజయవాడ వంటి నగరాలకు ఉన్నత చదువుల కోసం వచ్చే పేద, మధ్యతరగతి విద్యార్థుల వసతి సమస్యలను తీర్చేందుకు 'రాయల్ సర్వీస్ ట్రస్ట్' ఒక బృహత్తర ప్రాజెక్టును చేపట్టింది. ఎన్టీఆర్ జిల్లా నున్న గ్రామ పరిధిలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్రతిష్టాత్మక హాస్టల్ భవనాన్ని నిర్మించేందుకు ఈ ట్రస్ట్ నడుం బిగించింది. ఈ నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కోరుతూ, ట్రస్ట్ ప్రతినిధులు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కీలక ప్రతిపాదన వెనుక మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ మార్గదర్శకత్వం ఎంతో ఉంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వంగవీటి రాధాకృష్ణ మాట్లాడుతూ, "చదువుకోవాలనే తపన ఉన్నా, వసతి లేక ఎంతోమంది ప్రతిభావంతులైన గ్రామీణ విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపేస్తున్నారు. వారిని ప్రోత్సహించడం కోసం అన్ని రకాల భద్రతా ప్రమాణాలతో కూడిన వసతిని కల్పిస్తూ ఈ హాస్టల్‌ను నిర్మిస్తున్నాం. ప్రభుత్వం నుంచి వచ్చే అనుమతులు సకాలంలో అందేలా ఎంపీకి విన్నవించాము. ట్రస్ట్ ప్రతినిధుల విన్నపాన్ని సానుకూలంగా పరిశీలించిన ఎంపీ సానా సతీష్ బాబు, విద్యా రంగంలో ట్రస్ట్ చేస్తున్న ఈ కృషిని అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, హాస్టల్ నిర్మాణానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత శాఖలకు సిఫార్సు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం ఇంతటి గొప్ప సేవా కార్యక్రమాన్ని చేపట్టిన రాయల్ సర్వీస్ ట్రస్ట్ సభ్యులను ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, "గ్రామీణ విద్యార్థులకు కేవలం వసతి మాత్రమే కాకుండా, నాణ్యమైన భోజనం, చదువుకోవడానికి ప్రశాంతమైన వాతావరణం, భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందించాం. దీనివల్ల వందలాది మంది పేద విద్యార్థులకు భరోసా కలుగుతుంది," అని వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పెటేటి పుల్లయ్య, సీతాళం రాం బాబు, పెదన మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు. త్వరలోనే ఈ హాస్టల్ నిర్మాణం కార్యరూపం దాల్చి, విద్యార్థులకు అందుబాటులోకి వస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. రాయల్ సర్వీస్ ట్రస్ట్ చేపట్టిన ఈ కార్యక్రమం జిల్లాలో విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి విశేష ఆదరణ పొందుతోంది. విద్యాభివృద్ధికి ఈ హాస్టల్ ఒక ఆశాదీపంగా మారుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అడిషనల్ డైరెక్టర్ పి.కిరణ్ కుమార్‌కు ఘన వీడ్కోలు

**- సీఆర్ మీడియా అకాడమీ తరఫున పదవీ విరమణ శుభాకాంక్షలు**
**- సమాచార శాఖకు విశిష్ట సేవలు అందించిన అధికారి**



**విజయవాడ, (రాజధాని వార్తలు):** సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టరేట్‌లో అడిషనల్ డైరెక్టర్ (ఏడీ)గా విధులు నిర్వర్తించి పదవీ విరమణ చేస్తున్న పి.కిరణ్ కుమార్‌ను సీఆర్ మీడియా అకాడమీ తరఫున మేనేజర్ ఎం.భాస్కర్ నారాయణ, సిబ్బంది శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. డైరెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పి.కిరణ్ కుమార్ సమాచార శాఖలో పలు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. మీడియా, ప్రజా సంబంధాల రంగంలో ఆయన అనుభవం, సేవా దృక్పథం యువ అధికారులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ, తన సేవా కాలంలో సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్ మీడియా అకాడమీ జూనియర్ అసిస్టెంట్ లవరాజు, పీఎస్ శ్రీనివాస జీవన్, సిబ్బంది ఆదిత్య, జె.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మహానాడు ముగింపు సంబరాలు



**మక్కువ, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త భుజస్కంధాలపై ఉందని ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గుళ్ల.వేణుగోపాల్ నాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని ఏ.వెంకంపేట గ్రామంలో మహానాడు కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. లక్ష్మివారం రెండవ రోజు ఆంధ్రుల అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి ముందుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతికగా టీడిపి స్థాపించిన నాటి నుండి నేటి వరకు మహిళలకు అండగా నిలుస్తూ దేశంలో ఏ పార్టీ చేయని విధముగా వచ్చే ఎన్నికల్లో మహిళలకు ముప్పై మూడు శాతం రిజర్వేషన్ రిజర్వేషన్ కల్పించిన ఘనత టిడిపికే చెందుతుందన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి నాటినుండి నేటి వరకు కృషి చేస్తున్న పార్టీ ఏదైనా ఉంది అంటే అది తెలుగు దేశం పార్టీ ఒక్కటే అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఎల్లప్పుడూ ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. కార్యకర్తల సంక్షేమానికి టీడిపి పెద్దపీట వేస్తుందన్నారు. పర్చువల్ వేదికగా నిర్వహిస్తున్న మహానాడులో ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అందజేస్తున్న సందేశాలను ప్రజలకు పూర్తిస్థాయిలో చేరవేయాలని అన్ని గ్రామాలలో వివరించాలన్నారు. కార్యక్రమములో మహానాడు నిర్వహణ సాలూరు నియోజకవర్గ పరిశీలకులు సువ్వాడ. వనజాక్షి, మండల టీడిపి క్లస్టర్ ఇంచార్జ్ డాక్టర్ పి. మల్లేశ్వరరావు, మండలంలో గల 21 పంచాయతీల నుండి వివిధ గ్రామాల నుండి టీడిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan